క్లుప్తంగా

పీఎండీఎస్ విధానంలో భూసారం



పీఎండీఎస్ కిట్లను పంపిణీ చేస్తున్న ఏవో కిరణ్‌వాణి

వజ్రపుకొత్తూరు: పీఎండీఎస్ విధానంలో పంటలు సాగుచేస్తే భూమి సారవంతమై అధిక దిగుబడులు వస్తాయని మండల వ్యవసాయ అధికారి పి.కిరణ్‌వాణి అన్నారు. మండలంలోని పాతటెక్కలి గ్రామంలో పీఎండీఎస్(ప్రీ మాన్‌సూన్ డ్రై సోయింగ్)పై రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు పీఎండీఎస్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దాసరి దాలయ్య, ఏఈవో ఎం.జోత్స్న, వీహెచ్‌ఏ ప్రవీణ, పీఆర్‌పీ పెంటయ్య, ఐసీఆర్పీలు జి.వెంకటరమణ, సంధ్యారాణి, సరస్వతీ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



సీసీ రహదారి పనులు జరుగుతున్న దృశ్యం

వజ్రపుకొత్తూరు: మండలంలోని మెట్టూరు పంచాయతీ ఒంకులూరులో సీసీ రోడ్డు నిర్మాణాన్ని సర్పంచ్‌జోగి అప్పారావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పంచాయతీ నిధులు వెచ్చించి మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సహకారంతో గ్రామ అభివృద్ధికి నిధులు సమకూర్చుకుంటున్నామన్నారు. అభివృద్ధి పనులకు ప్రజల సహకారం అవసరమన్నారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు లండ శ్రీను, ఎంపీటీసీ సభ్యురాలు సురేఖ, లండ భోజరావు, ఈశ్వరరావు, రాజేశ్వరి, నేతా జగన్నాథం, వల్లభరావు తదితరులు పాల్గొన్నారు.

'చదవడం మాకిష్టం'తో పఠనా సామర్థ్యం



జట్టు కృత్యాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: విద్యాశాఖ తీసుకొచ్చిన చదవడం మాకిష్టం కార్యక్రమంతో విద్యార్థుల్లో పఠనా సామర్థ్యం పెరుగుతుందని బిర్లంగి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వాసంతి పట్నాయక్ అన్నారు. పాఠశాల పరిధిలోని 6 నుంచి 8వ తరగతి విద్యార్థులతో చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులను జట్టుగా ఏర్పాటు చేసి, వివిధ కృత్యాలు నిర్వహించారు.

విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం



తరగతులను పర్యవేక్షిస్తున్న ప్రిన్సిపాల్ శరత్‌బాబు

మందస: విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చింతాడ శరత్‌బాబు అన్నారు. ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించని విద్యార్థులకు కళాశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ తరగతులను శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మే 1వ తేదీ నుంచి ప్రారంభమైన శిక్షణ తరగతులు 20 వరకు కొనసాగుతాయన్నారు. విద్యార్థులకు ప్రభు త్వం తీసుకున్న నిర్ణయంతో మేలు జరుగుతుందన్నారు.

10న జిల్లాస్థాయి క్విజ్ పోటీలు

పలాస: మండలంలో నీలావతి గ్రామంలోని ప్రజా గ్రంథాలయంలో ఈనెల 10వ తేదీన ఓపెన్ క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు ఉద్దానం ప్రాంత విద్యాభివృద్ధి వేదిక సభ్యులు శుక్రవారం తెలియజేశారు. ఈ మేరకు పలు గ్రామాల్లో కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉద్దానం ప్రాంత విద్యాభివృద్ధి వేదిక ఉపాధ్యక్షురాలు పోతనపల్లి గీతమ్మ, ప్రధాన కార్యదర్శి బొడ్డు చిన్నారావు, కుత్తుం ప్రకాష్, బుడత ఢిల్లేశ్వరరావు, బొమ్మాళి శివ తదితరులు పాల్గొన్నారు. వివరాలకు 97011 51207 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

చిన్నపిల్లల డాక్టర్‌గా మహారాజ్

టెక్కలి రూరల్: రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన వైద్యుల బదిలీల్లో భాగంగా టెక్కలి జిల్లా ఆస్పత్రికి చిన్నపిల్లల వైద్యుడిగా బి.ఆర్.కే మహారాజ్ నియామకమయ్యారు. ఈయన ఇదివరకు విజయగరం జిల్లా ఎస్.కోట ఏరియా ఆస్పత్రిలో పనిచేశారు. గతంలో టెక్కలిలోనే పనిచేసిన ఈయన ఎస్.కోటకు వెళ్లారు. అప్పటి నుంచి టెక్కలిలో చిన్నపిల్లల డాక్టర్ పోస్టు ఖాళీగా ఉండడంతో, మరలా ఇక్కడికి వచ్చినట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి.

భక్తిశ్రద్ధలతో పూజలు



సోంపేట: భూలోకమ్మ సన్నిధిలో కృపారాణి తదితరులు



మందస: ఉత్సవాలకు అంకురార్పణ చేస్తున్న దృశ్యం

మందస: మేజరు పంచాయతీ మందసలో గ్రామదేవత అన్నపూర్ణమ్మ తల్లి ఉత్సవాలకు శుక్రవారం అంకురార్పణ జరిగింది. రాజుల కాలం నుంచి ఆనవాయితీగా వస్తున్న గోదుమరాయి కార్యక్రమం సంబరాల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో జరిగింది. దీనిలో భాగంగా మహిళలు పూర్ణకుంభాలతో వచ్చి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామదేవత ఉత్సవాలు ఈనెల 28 నుంచి జూన్ 6వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు నిర్వహించనున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలియజేశారు.

భూలోకమ్మను దర్శించుకున్న కృపారాణి

సోంపేట: మండలంలోని లక్కవరం గ్రామంలో వెలసిన భూలోకమాత అమ్మవారిని కేంద్ర మాజీమంత్రి కిల్లి కృపారాణి శుక్రవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్కవరం గ్రామంలో శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు గంగాలమ్మ, నింభాషిణీ, భూలోకమాత ఆలయ ప్రతిష్ఠ మహోత్సవాలు గ్రామస్తులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, కిల్లి రామ్మోహన్, కంచిలి మాజీ ఎంపీపీ ఇప్పిలి కృష్ణారావు, సర్పంచ్ తడక జోగారావు, ఎంపీటీసీ పోలాకి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



కవిటిలో పట్టాభిరామునికి చక్రతీర్థ స్నానం ఆచరిస్తున్న అర్చకులు

ముగిసిన కల్యాణోత్సవాలు

కవిటి: మండలంలోని ప్రగడపుట్టుగ కోదండ రామాలయం, కవిటిలో వెలసిన పట్టాభి రామాలయంలో తిరుకల్యాణ మహోత్సవాలు శుక్రవారంతో వైభవంగా ముగిశాయి. బ్రహ్మపురానికి చెందిన వేద పండితుల ఆధ్వర్యంలో ఐదురోజుల పాటు ఆగమ శాస్త్రం సాంప్రదాయంలో ఉత్సవాలు నిర్వహించారు. చివరి రోజున స్వామివారికి చక్రతీర్థస్నానం, పూర్ణాహుతి, ధ్వజారోహణం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల అభివృద్ధికి కృషి



స్థానికులతో మాట్లాడుతున్న మంత్రి సీదిరి అప్పలరాజు

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు
- లొత్తూరులో గడప గడపకూ మన ప్రభుత్వం

పలాస: రాష్ట్రంలోని గిరిజన గ్రామాల అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మండలంలోని లొత్తూరు పంచాయతీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. పంచాయతీలోని 13 గ్రామాలను అనుసంధానం చేస్తూ వేస్తున్న కొన్ని రోడ్లకు శంకుస్థాపన, పూర్తయిన రోడ్ల ప్రారంభోత్సవం నిర్వహించారు. స్థానికుల సమస్యలను తెలుసుకొని, పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉంగ ప్రవీణ, పలాస పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి ఉంగ సాయికృష్ణ, సచివాలయ కన్వీనర్ దువ్వాడ రవి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కొర్ల సంతోష్, వైఎస్సార్‌సీపీ మండల యువజన విభాగ అధ్యక్షుడు ఎం.ఎస్ మూర్తి, సర్పంచ్‌లు తామాడ మదన్, ఎంపీటీసీ మద్దిల పాపారావు, జి.మోహనరావు, ఎంపీడీవో ఎస్.రమేష్‌నాయుడు, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్ర, వీఆర్వో ప్రసాద్, సర్పంచ్ సవర పద్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు సవర దాలమ్మ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



లబ్ధిదారులతో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్
- పలు గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం

కోటబొమ్మాళి: ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని చీపుర్లపాడు సచివాలయం పరిధిలోని ఊడికిలపాడు, దుర్గంపేట, వరహాలమ్మపేట గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

స్థానికుల సమస్యలు తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, వైస్ ఎంపీపీ దుక్క రోజారాణి, మండల కో–ఆప్షన్ సభ్యుడు రంజాన్ రాజుబాయ్, సచివాలయాల కన్వీనర్ల మండల ఇన్‌చార్జి గెడ్డవలస నాగభూషణరావు, సర్పంచ్‌లు నేతింటి అప్పలస్వామి, నూక సత్యరాజ్, అల్లు కల్యాణి, సుంకరి జనార్దన, కాళ్ల సంజీవరావు, బొడ్డు వెంకటరమణ, రెడ్డి లక్ష్మణ, బమ్మిడి శ్రీనివాస్, అక్కురాడ సురేష్, ఎంపీటీసీలు బొడ్డు అప్పన్న, బొడ్డు చెంచు, కాకి లక్ష్మణ, సింగూరు నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకూ మన ప్రభుత్వం నేడు

మందస: మేజరు పంచాయతీ మందస సచివాలయం–2 పరిధిలో ఈనెల 7వ తేదీన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీపీ డొక్కరి దానయ్య, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, పట్టణ అధ్యక్షుడు సిందిరి జగన్‌లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొ విజయవంతం చేయాలని కోరారు.

త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు



మాట్లాడుతున్న మల్లేశ్వరరావు

ఇచ్ఛాపురం: వైఎస్సార్, జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని సోషల్ డవలప్‌మెంట్ స్పెషలిస్టు, గృహ నిర్మాణ శాఖాధికారి సీహెచ్ మల్లేశ్వరరావు సూచించారు. పట్టణంలోని 1వ వార్డు పురుషోత్తపురం మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో 60 మంది మహిళా సంఘ సభ్యులతో గృహ నిర్మాణాలపై అవగాహన సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్మాణాలు ప్రారంభించిన ఇళ్లను వెంటనే ప్రారంభించాలని సూచించారు.

తీర్థ పానమట్టం వితరణ



ఊరేగింపుగా తీర్థ పానమట్టం తరలిస్తున్న దాతలు, భక్తులు

కాశీబుగ్గ: పలాస మండలం బ్రాహ్మణతర్లా గ్రామంలో ఉన్నటువంటి శివాలయానికి అదే గ్రామానికి చెందిన వైశ్యరాజు వాసుదేవ్, దమయంతి చిన్న కుమారుడు వెంకటరమణమూర్తి, భారతి ఇత్తడితో తయారు చేసిన తీర్థ పానమట్టం వితరణగా శుక్రవారం అందజేశారు. ముందుగా గ్రామ వీధుల్లో ఊరేగించి, అనంతరం ప్రత్యేక పూజలు చేపట్టి ఆలయానికి అందించారు. కార్యక్రమంలో కూర్మారావు, సల్ల నాగేశ్వరరావు, పొందర త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకూడదు



రివర్ బండ్‌ని పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ రాజలక్ష్మి

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. బాహుదా నదిలో ఇటీవల ఏర్పాటు చేసిన రివర్ బండ్ నీటి ప్రవాహానికి కొట్టుకుపోయింది. ఈ విషయం తెలుసుకున్న చైర్‌పర్సన్ రివర్ బండ్‌ను శుక్రవారం పరిశీలించారు.

ప్రజల తాగునీటి సమస్యకు ఎటువంటి సమస్య రాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సిబ్బందికి ఆదేశించారు. ఆమెతో పాటు మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్, ఏఈ పృథ్వీ, సిబ్బంది యర్రయ్య తదితరులు ఉన్నారు.

తాగునీటి సరఫరా



ట్యాంకర్ ప్రారంభిస్తున్న భాస్కరరావు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి కళింగ కోమటి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంచినీటి సరఫరా కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. పట్టణ పరిధిలో ఉన్నటువంటి బీద కుటుంబాలకు అవసరమైన మంచినీటిని అందిస్తున్నారు. రోజుకు ఆరు ట్యాంకర్లతో వేసవికాలంలో సరఫరా చేయనున్నట్లు తెలిపారు. వైశ్య సంఘంలో ఎవరైనా వివాహాలు జరుగుతున్నప్పుడు రూ.3 వేలు చొప్పున కేటాయిస్తారని, ఆ నిధులతో తాగునీటి సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు మల్లా భాస్కరరావు, సంఘ మహిళా డైరెక్టర్ పీవీ పద్మజా, తంగుడు కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

ఘనంగా కణితి జయంతి

కాశీబుగ్గ: దివంగత మాజీ ఎంపీ డాక్టర్ కణితి విశ్వనాథం జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పలాసలో ఉన్నటువంటి కణితి స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామానందస్వామి, లక్కోజు ధర్మారావు, కాశీప్రసాద్, బూర్జిపేట హరికృష్ణ, సీహెచ్ లోకనాథం, నర్తు రామారావు, బొండా శ్రీనివాసరావు, రమేష్ బెహరా, గొల్లపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో పనిచేయాలి

టెక్కలి రూరల్: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేసేందుకు వలంటీర్లు చిత్తశుద్ధితో పనిచేయాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ సూచించారు. మండలంలోని పలు గ్రామాలకు, టెక్కలి పరిధిలోని పలు వీధుల్లో నూతనంగా నియామకమైన వలంటీర్లకు నియామక పత్రాలు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో టెక్కలి మేజర్ పంచాయతీ సర్పంచ్ గొండేల సుజాత తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం నేడు

కంచిలి: కంచిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం శనివారం మధ్యాహ్నం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు కమిటీ నూతన అధ్యక్షుడు బతకల మోహనరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్యక్రమానికి జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్‌లు హాజరవుతారని పేర్కొన్నారు.

ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పరిధి పురుషోత్తపురం ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జి.శివప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. దరఖాస్తులు చేసుకొనే విద్యార్థులు 01/09/2009 నుంచి 30/09/2011ల మధ్య జన్మించి ఉండాలని సూచించారు. బీసీ, ఓసీ అభ్యర్థులకు రూ.150, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.75ల ఫీజు నిర్ణయించినట్లు తెలిపారు.

ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య

ఇచ్ఛాపురం రూరల్: ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని బిర్లంగి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు వాసంతి పట్నాయక్ అన్నారు. ఈ మేరకు మండలంలోని బి.తోటూరు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి 6వ తరగతిలో చేరబోయే విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి అడ్మిషన్లు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ బడుల్లో జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద, ఉచితంగా పాఠ్య పుస్తకాలు తదితర పథకాలు అందజేయడం జరుగుతోందన్నారు. ప్రస్తుతం తమ పాఠశాలలో అడ్మిషన్లు జరుగుతున్నాయని తెలియజేశారు.

అర్హులందరికీ ఉపాధి పనులు

ఇచ్ఛాపురం రూరల్: అర్హులందరికీ ఉపాధి పనులు కల్పించాలని ఎంపీడీవో కె.రామారావు సూచించారు. స్థానిక ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫేక్ మస్టర్లను నియంత్రించాలని, రోజుకు 6 గంటల సమయం పాటు పనిచేయడం ద్వారా గరిష్ట వేతనం అందుతుందన్నారు. పని ప్రదేశంలో నీరు, నీడ సౌకర్యం ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి



భూమిపూజ చేస్తున్న ప్రకాష్

కవిటి: గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్ అన్నారు. మండలంలోని ఆర్.భైరిపురంలో సీసీ రోడ్డు పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ యలమంచి నీలయ్య, యలమంచి సత్యం తదితరులు పాల్గొన్నారు.

మినీ రక్షిత నీటి పథకం ప్రారంభం

కంచిలి: మండల కేంద్రం కంచిలి పంచాయతీ పరిధి మఠం కంచిలిలో నిర్మించిన మినీ రక్షిత మంచినీటి పథకాన్ని శుక్రవారం ప్రారంభించారు. దీంతో చాలా రోజులుగా మఠం కంచిలి చివరి వీధిలో నెలకొన్న నీటి సమస్యకు తెరపడినట్లయింది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అప్పలనాయుడు, లండ లోకనాథం, జగదీష్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బైబిల్ ఎగ్జిబిషన్ ప్రారంభం



బైబిల్ స్టాల్స్ పరిశీలిస్తున్న చైర్మన్ గిరిబాబు తదితరులు

కాశీబుగ్గ: పట్టణంలోని పల్లివీధిలో ఉన్న జీఎస్ఎంటీ చర్చిలో బైబిల్ ఎగ్జిబిషన్ కం సేల్స్ స్టాల్‌ను మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవుడు సరైన మార్గంలో నడిచేందుకు బైబిల్ వ్యాఖ్యలు దోహదపడతాయన్నారు. అనంతరం చైర్మన్ గిరిబాబును క్రైస్తవ సంఘ పెద్దలు సన్మానించారు. కార్యక్రమంలో బైబిల్ సొసైటీ కార్యదర్శి జాన్‌విక్రమ్, ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా ప్రెసిడెంట్ కె.అబ్రహం, పలాస ప్రెసిడెంట్ బిషన్ సుందర్‌సింగ్, వైస్ ప్రెసిడెంట్ జీఎంఎస్ అనీల్‌రాజ్, సెక్రటరీ జాన్‌సన్, ట్రెజరర్ పాల్‌దేవ ప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ మీసాల సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

1,200 ఎకరాలకు సాగునీరు



పనులు పరిశీలిస్తున్న జెడ్పీటీసీ నారాయణమ్మ

ఇచ్ఛాపురం రూరల్: శరవేగంగా నిర్మితమవుతున్న కేశుపురం న్యూ గ్రోయిన్‌తో ఖరీఫ్‌లో 1,200 ఎకరాలకు పక్కాగా సాగునీరు అందుతుందని జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ అన్నారు. మండలంలోని ఈదుపురంలో బహుదా నదిపై కలెక్టర్ నిధులు రూ.28 లక్షల వ్యయంతో చేపడుతున్న గ్రోయిన్ పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో టీడీపీ నాయకులు రైతులను మభ్యపెట్టారని, కానీ ప్రస్తుతం జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజుల కృషితో గ్రోయిన్ నిర్మాణం పూర్తవుతోందన్నారు. నాణ్యతా ప్రమాణాలతో, వర్షాలు కురవక ముందే పనులు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, మాజీ జెడ్పీటీసీ దక్కత నూకయ్య రెడ్డి, సర్పంచ్ గుజ్జు ఢిల్లీరావు, మాజీ సర్పంచ్ సీలాపు చంద్రయ్య, జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తమ రెడ్డి, పిట్ట మామయ్య, రాంపత్ని చిట్టిబాబు, ఉప్పాడ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మందస రైల్వేస్టేషన్‌కు ఎఫ్‌వోబీ మంజూరు



మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును సన్మానిస్తున్న దృశ్యం

మందస: మండలంలోని మందస(కొత్త కమలాపురం) రైల్వేస్టేషన్‌కు ఫుట్ ఓవర్ బ్రిడ్జి(ఎఫ్‌వోబీ) మంజూరైంది. బ్రిడ్జి లేకపోవడంతో స్టేషన్‌లో రైళ్లు ఆగే సమయంలో అవతల వైపు ఉన్నటువంటి గ్రామాలకు వెళ్లేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. దీంతో సమస్యను మంత్రి సీదిరి అప్పలరాజు రైల్వేశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల డీఆర్ఎం రైల్వేస్టేషన్‌ను సందర్శించి, ఎఫ్‌వోబీ అవసరమని గుర్తించారు. దీంతో మందస రైల్వేస్టేషన్ నుంచి కొత్తకమలాపురానికి వెళ్లే గ్రామాలకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి మంజూరైంది. బ్రిడ్జి మంజూరుకు కృషి చేసిన మంత్రి అప్పలరాజును సర్పంచ్ దుంపల వైకుంఠరావు ఆధ్వర్యంలో స్థానికులు శుక్రవారం సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ డొక్కరి దానయ్య, ఎంపీటీసీ వాయలపల్లి మాధవరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు లమ్మత మధుసూదనరావు, దుంపల లింగరాజు, కొండ్యా ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ ఇంట్లో చోరీ



చిందరవందరగా ఉన్న బీరువా

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ పల్లంటి మధుమూర్తి ఇంటిలో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. రూ.2 లక్షల నగదు, పది తులాల బంగారు ఆభరణాలు పోయినట్లు బాధితులు తెలిపారు. 8వ వార్డు డబ్బూరి వీధిలో నివాసం ఉంటున్న కౌన్సిలర్ ఇంటిలో పెరటి వైపు నుంచి రాత్రి ముగ్గురు వ్యక్తులు జొరబడి ఇంట్లో గల బీరువాలను తెరిచి అందులో దాచిపెట్టిన డబ్బులు, బంగారు ఆభరణాలు దొంగిలించారు. కుటుంబ సభ్యులు మేడపై నుంచి కిందకు చూస్తే ఎవరో ముగ్గురు వ్యక్తులు ముఖానికి ముసుగు వేసుకుని పెరటి గోడ దూకి పారిపోయినట్లు కనిపించారని వారు తెలిపారు. వెంటనే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా.. సీఐ ఆర్.ఈశ్వర చంద్రప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.